# ఎన్. ఐ. ఎస్. హెచ్. టి. హెచ్. ఎ

## (నిష్ఠా)

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమగ్రవికాస శిక్షణా కార్యక్రమం

# భాషలు - బోధనాశాస్త్రం

## మాడ్యూల్ యొక్క అవసరం

- వైవిధ్యభరితమైన భారతీయ నేపథ్యంలో భాషాబోధన మరియు అభ్యసన సందర్భాలను గురించి, భాషాప్రక్రియల గురించి ఉపాధ్యాయులు తెల్సుకోవడానికి
- తరగతి గది బయట భాషాభ్యసనం జరిగే విధానాన్ని గురించి ఉపాధ్యాయులు తెల్సుకోవడానికి
- బహుభాషత్వాన్ని ఒక వ్యూహంగా అమలు పరుచడం పై అవగానకోసం
- బోధన మరియు వివిధ భాషానైపుణ్యాలను మదింపు చేసుకునే ప్రణాళికను సిద్ధపరుచుకునే విషయంలో అవగాహనకై

# స్థూలంగా...

- భాషాభ్యసనం-అభ్యసనంలో భాషయొక్క ప్రాధాన్యత, భారతదేశంలో భాషాభ్యసనం బోధనా పరిస్థితులు
  - భాష-విద్యావిధానం
  - త్రిభాషా సూత్రం
  - బహుళభాషా తత్వాన్ని తరగతి గదిలో ఒక బోధనావ్యూహంగా అమలుచేయడం
- ప్రథమ, ద్వితీయ, తృతీయభాషలను బోధించడం, నిర్వహణ, వనరులు
- భాషాబోధనా లక్ష్యాలు, అభ్యసనఫలితాలు సాధించడం
- భాషానైపుణ్యాలను బోధించడం (వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, వ్యాకరణం బోధించడం, పదజాలం, ఆంగ్ల/హిందీ/మాతృభాషలలో దృష్టాంతాలతో కూడిన సాహిత్యంపై అవగాహన కల్గించడం
- లింగ, ప్రత్యేక అవసరాలు, బహుభాషత్వం, భిన్నత్వం మొ. వాటిని గూర్చి తెల్పడం, వీటిని బోధనాభ్యసనంలో సమ్మిళితం చేయడం
- భాషామదింపు, దాని ప్రక్రియలు, నిరంతరమదింపు, సమవయస్కుల మదింపు, స్వీయమదింపు, ఫలితాలు నివేదించడం

# లక్ష్యాలు


- భాషా విద్యయొక్క వివిధ భావనలను అర్థం చేసుకోవడం (ఉదా: భాషాభ్యసన స్వభావం, అభ్యసనలో భాషయొక్క పాత్ర, బహుభాషత్వాన్ని ఒక వనరు, మరియు వ్యూహంగా అమలు చేయడం)
- భారతీయనేపథ్యంలో(పరిస్థితుల్లో) భాషాబోధనయొక్క లక్ష్యాలు, భావనలు మరియు **2005** జాతీయ విద్యా ప్రణాళికా చట్రం యొక్క తాత్వికతను అర్థం చేసుకోవడం.
- సమీకృత భాషానైపుణ్యాల విధానాన్ని భాషా సాహిత్యాల అభ్యసనంలో సమ్మిళితం చేయడం, వ్యక్తీకరణ నైపుణ్యాలను పిల్లల్లో పెంపొందించడానికి వారిని సందర్భోచిత కార్యకలాపాల్లో నిమగ్నం చేయడం మొ. వాటిగురించి అవగాహన పొందడం.
- వివిధదశల్లో(తరగతుల్లో) భాషాబోధనాభ్యసనం కొరకు, అభ్యసనఫలితాలు సాధించడం కొరకు తగిన ప్రక్రియలను, ప్రణాళికలను రూపొందించడం.
- భాషానైపుణ్యాలైన వినడం మాట్లాడడం, చదువడం, రాయడం, వ్యాకరణం, పదజాలం వంటి వాటిని నేర్చే సందర్భాల్లో రకరకాల వ్యూహాలను అమలు పరిచే విధంగా ఉపాధ్యాయులను చైతన్య పరచడం.

**Contd...**

- అభ్యాసకుడు, లింగవివక్ష, ప్రత్యేక అవసరాలు, సమ్మిళిత తరగతిగది, పాఠశాల ఆధారితపూర్వ-వృత్తి విద్య మొదలైన సాధారణ అంశాలపైన అవగాహన కలిగించడం.
- నిరంతరమూల్యాంకనప్రక్రియలను మరియు వ్యూహాలను అర్థం చేసుకోవడం, అభ్యసనఫలితాలను నమోదు చేయడంపై అవగాహన కలిగించడం
- తరగతి వారీగా వివిధ విషయాల్లో(సబ్జెక్టుల్లో) ఆశించిన అభ్యసనఫలితాలను సాధించడం కొరకు ఉపాధ్యాయుల సామర్థ్యం పెంపొందేలా చూడడం.

# భాషాసుసంపన్న వాతావరణాన్ని కల్పించడం

- అభ్యాసకునికి(విద్యార్థికి) తనచుట్టూ 'భాష' ఉందని తెలుసుకునేట్లు ఉండాలి.



# ప్రారంభ అక్షరాస్యత

- పిల్లలు మాట్లాడే మౌఖికభాషను పరిపుష్టం చేయడం
- చిత్రాలు గీయడం, గీతలు గీయడం అనేవి లేఖన పూర్వస్థాయి కృత్యాలు ఇవి భావప్రసారానికి మార్గాలు.
- కథలు వినడం, కథలు చెప్పడం అనేవి భాషా వనరులుగా, భాషాభ్యసనానికి ఉత్తమవ్యూహాలుగా ఉపయోగపడుతాయి.
- భాషాభ్యసనాన్ని పిల్లలజీవితానికి, సంస్కృతికి, సమాజానికి సంయోజనం చేయడం.
- మ్యాగజైన్స్, వార్తాపత్రికలు, **ICT** మొదలైన వాటిని తరగతిలో భాషాభ్యసనానికి వనరులుగా ఉపయోగించడం.

# భాషలో నిమగ్నం కావడం

- పిల్లలు ఆయా అవసరాల్లో/ సందర్భాల్లో భాషను ఉపయోగించి కృత్యాలు చేస్తారు.
- జట్టుపనులు, జంటకృత్యాలు, సమస్యలను సాధించడం, సమవయస్కులతో చర్చించడం మొదలైనవి భాషను పరిపుష్టం చేస్తాయి.
- ఉపాధ్యాయులు కింది వ్యూహాలను అనుసరించవచ్చు.
    - కథలు చెప్పడం
    - కథలు పొడిగించడం
    - గొలుసుకట్టు కథ
    - ఇతివృత్తోచితమైన పదజాలాన్ని పిల్లలే జట్టుగా తయారుచేయడం
    - ఉక్తలేఖనం
    - రాయడానికి అవసరమైన ప్రక్రియలు

## ఈ కింది సంఘటనను చూద్దాం

జపాన్‌కు చెందిన ఒక కుటుంబము ఉద్యోగరీత్యా అమెరికాకు వెళ్ళింది. తండ్రి ఒక మల్టీనేషనల్ కంపెనీలో పనిచేసేవాడు. ఆ కుటుంబంలోని మూడేళ్ళ బాలికను పొరుగింటి పెద్దాయన చూసి స్నేహపూర్వకంగా ఇంగ్లీషులో మట్లాడడం మొదలుపెట్టాడు. అతని మాతృభాష ఇంగ్లీషు. జపనీస్ రాదు.

మొదట అతను చిన్నపదాలను ఉపయోగిస్తూ (ఉదా. 'హలో! హౌ ఆర్ యు? ఆర్ యు ఓ కే ?' వంటి పదాలతో మాట్లాడాడు. కాని ఆ బాలిక ప్రతిస్పందించలేదు. కనీసం తలఊపుతూ లేదా హావభావాలతో అయినా ఆ బాలిక ఎందుకు ప్రతిస్పందించడం లేదో ఆ వ్యక్తికి అర్థం కాలేదు.

అయినా ఆ వ్యక్తి తన ప్రయత్నాన్ని విరమించలేదు. సూత్రబద్ధంగా నిర్మితమైన మాటలతో/ పదాలతో/ వాక్యాలతో ఆ బాలికతో మాట్లాడుతూనే ఉన్నాడు. అట్లా ఏడెనమిది నెలలు గడిచాయి. ఆ కుటుంబము బదిలీకారణంగా మళ్ళీ జపానుకు తిరిగి వచ్చింది.

ఇప్పుడు చెప్పండి.

ఆ అమ్మాయికి ఆంగ్లము వచ్చి ఉంటుందా?

అవును.

ఆ అమ్మాయి ఆంగ్లములో మాట్లాడగలిగింది.

ఆంగ్లము మాతృభాషగా కలిగిన ఆంగ్లేయుడు మాట్లాడగలిగినట్టుగా ఆ బాలికకూడా ధారాళంగా మాట్లాడగలిగింది.

ఆ ఆంగ్లేయుడు కూడా ఆశ్చ్యర్యపోయాడు, ఆ అమ్మాయి ఆంగ్లభాషా వ్యాకరణ నియమాలకు లోబడి మాట్లాడగలుగుతున్నందుకు, ఆ నియమాలగురించి అంతకుముందు ఆ అమ్మాయికి తెలియకపోయినప్పటికీ....

ఇదంతా

ఎట్లా జరిగింది?

ఎందుకు జరిగింది?

## ఐన్‌స్టీన్ కు సంబంధించిన ఒక సంఘటన చూద్దాం

ఐన్‌స్టీన్‌కు చాలాకాలం వరకు మాటలు రాకపోయేవి. రెండున్నరేళ్ళ వయసు వచ్చినా మాట్లాడకపోయేవాడు. తల్లిదండ్రులు ఆందోళనతో వైద్యులను సంప్రదించారు. అయినా ఫలితం లేదు. కొంతకాలం గడిచింది.

ఒకరోజు భోజనము చేస్తున్నసమయంలో ఐన్‌స్టీన్ హఠాత్తుగా 'ది సూప్ ఈజ్ వెరీ హాట్ ' అని అన్నాడు. ఆ మాటలువిన్న కుటుంబసభ్యులు ఆశ్చర్యపోయారు. ఇంతకాలము తర్వాత మాట్లాడినా ఆ బాలుడు ఏమాత్రం తొట్రుపాటు లేకుండా పూర్తివాక్యాన్ని చక్కగా పలికాడు. దీన్ని వాళ్ళు నమ్మలేకపోయారు.

ఇంతవరకు మాట్లాడని నువ్వు ఈ సమయంలో ఇంతచక్కగా ఎలా మాట్లాడగలిగావు? అని ఐన్‌స్టీన్‌ను అడిగితే 'ఇంతవరకు అంతా సక్రమంగా ఉన్నదికదా!' అని అన్నాడట!

ఈ సంఘటన మనకేం చెప్తున్నది?

పిల్లలకు

అవకాశాన్ని/ అవసరాన్ని / సవాలును /సందర్భాన్ని

కల్పించాలి.

## పిల్లలకు గుర్తింపదగిన శ్రవణనైపుణ్యాలు ఉంటాయి.

- ఒకరోజు వయస్సు గల శిశువు తల్లి మాటలను, అపరిచితుల మాటలను గుర్తించగలుగుతుంది. తల్లిమాటలకే ప్రతిస్పందిస్తుంది.
- పుట్టిన కొన్ని రోజులకు ధ్వని పుట్టిన వైపు శరీరకదలిక ఉంటుంది.
- పుట్టిన కొన్ని వారాల్లో మనుష్యుల మాటలకు ఇతరధ్వనులకు తేడా గుర్తించగలుగుతారు.
- నాలుగు వారాల తరువాత ప, బ మొదలైన అక్షరాల/ధ్వనుల మధ్య తేడాను గుర్తిస్తారు.

- **2 నెలలనుండి 4 నెలలు** విభిన్న రకాలైన కంఠధ్వనులలోని అర్థాలను (కోపము, సంతోషము, కసురుకోవడం మొ.) భావాలను గ్రహించి ప్రతిస్పందిస్తాడు.
- **6 నెలలనుండి** ప్రత్యేక సందర్భాలకు సంబధించిన ఉచ్చారణలను గ్రహిస్తాడు. (ఉదా. బై బై, చప్పట్లు, వ్యక్తులపేర్లను గుర్తించడం, కుటుంబసభ్యుల పేర్లను గుర్తించడం, కొన్ని అంకెలను (మాటల్లో) గుర్తిస్తాడు.
- **సంవత్సరాంతము వరకు** అనేక పదాలను విని, గుర్తించి ప్రతిస్పందించగలుగుతాడు.

# జ్ఞానాత్మకత - అనుసంధానాత్మకత

- **Every child is born with LAD (Language Acquisition Device)**
  ప్రతిపిల్లవాడు సార్వత్రిక భాషావిభాగముతో జన్మిస్తాడు.
- కాబట్టి ప్రతిభాషకు వ్యాకరణము ఉంటుంది.
- సార్వత్రిక వ్యాకరణము (నామవాచకం, క్రియ, విశేషణం తరువాత వాక్యం ఇట్లా) ఒక క్రమం ఉంటుంది.

# INPUT HYPOTHESIS/ CRITICAL PERIOD

**Krashen (1985) based on Chomsky's ideas**

**developed i+1 (second language contexts)**

**INPUT is essential**

**But not sufficient**

**INERACTION (Long, 1989)**

**Is that enough?**

**OUTPUT (Swain, 1991)**

## భాషాభ్యసన లక్ష్యాలు మరియు అభ్యసన ఫలితాలు :

తమ తరగతి గది ప్రక్రియలను సమర్థవంతంగా ప్రణాళిక చేయడం కొరకు వారు బోధిస్తున్న స్థాయి లేదా తరగతి యొక్క భాషా బోధన మరియు అభ్యసన ఫలితాల లక్ష్యాలను ఉపాధ్యాయులు అర్థం చేసుకోవాలి. ఇది అభ్యాసకులను అర్థం చేసుకోవడానికి, నేపథ్యం తెలుసుకోవడానికి, భాషాసామర్థ్యాలను అంతరాలను తెలుసుకోవడం, అవసరమగు పరీక్ష, ప్రశ్నలు రూపొందించుకోవడానికి, ఒక భాషాపాఠ్యాంశాన్ని బోధించడానికి ప్రణాళిక తయారుచేసుకోవడానికి తోడ్పడుతుంది. తరగతి గది బోధనలకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలి. అన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలకు అభ్యసన ఫలితాల అమలు తప్పనిసరి. భాషా బోధనాలక్ష్యాలు, సామర్థ్యాలు, నైపుణ్యాలకు అనుగుణంగా అభ్యసనాఫలితాలను రూపొందించారు.

విద్యాప్రణాళిక, పాఠ్యప్రణాళికల్లో పొందుపరిచిన భాషాబోధన లక్ష్యాలను చూడవచ్చు. భాషాబోధన లక్ష్యాలు సామర్థ్యాధారిత అభ్యసనంగా మారడానికి అభ్యసన ఫలితాలు తోడ్పడతాయి. ఇందుకోసం website www.NCERT.nic.in చూడవచ్చు.

జాతీయ విద్యాప్రణాళికా చట్రం (నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్) రూపొందించిన పాఠ్యప్రణాళిక (సిలబస్) లక్ష్యాలను మరియు నైపుణ్యాలను మీరు పరిశీలించవచ్చు. తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడానికి 6వ తరగతి ఆంగ్ల పుస్తకంలోని ఒక పాఠ్యాంశాన్ని పరిశీలిద్దాం.

6వ తరగతి (ఆంగ్ల పాఠ్యపుస్తకంలోని నుంచి మొదటి పాఠం) ఇది – పాట్రిక్ ఇంటిపని ఎవరు చేశారు? (హూ డిడ్ పాట్రిక్ హోంవర్క్)

| | |
|---|---|
| **1. పఠన పూర్వ కృత్యం**<br>(Pre Reading) | • పిల్లలు ఇంటిపని (హెూంవర్క్) చేయడం గురించి ఇష్టాయిష్టాలను జట్లలోనూ, పూర్తి తరగతిలో చర్చించడం.<br>• టీచర్ ఒక ఆడియో టెక్స్ ని ముందస్తుగా ప్లే చేయవచ్చు లేదా టెక్స్ట్ బుక్ యొక్క QR కోడ్, NROER లేదా ఏదైనా ఇతర సోర్స్ నుంచి హెూంవర్క్ మీద క్లిప్ ప్లే చేయాలి. |
| **2. చదివేటప్పుడు:**<br>(While Reading) | • ఉపాధ్యాయుడి ఆదర్శ పఠనం.<br>• పిల్లలను జతలుగా, గ్రూపులుగా చేయడం. ఒకరితర్వాత ఒకరు పాఠాన్ని చదువడం, పిల్లలు అవగాహనతో పాఠాన్ని చదివేలా ఉపాధ్యాయుడు సహకరించడం, పిల్లలు పదాల ఉచ్చారణ, పదాల అర్థాల గురించి అడిగితే, ఉపాధ్యాయుడు మద్దతు ఇవ్వడం. తరువాత, నిఘంటువును ఉపయోగించడం ద్వారా లేదా సందర్భాన్ని బట్టి అర్థాన్ని గ్రహించడాన్ని ప్రోత్సహించడం.<br>• పాఠ్యాంశ విషయాన్ని విద్యార్థులు అర్థం చేసుకున్నారా లేదా అని తెలుసుకోవడం కొరకు ప్రతి భాగం తరువాత ప్రశ్నలు అడగవచ్చు. |

| | |
|---|---|
| **3. పఠనానంతరం, పఠనావగాహన** (Post Reading - Reading Comprehension) | • జట్లలో లేదా జంటల్లో, పిల్లలు పాఠ్యపుస్తకాల నుంచి పఠనానంతర ప్రశ్నలకు దిశానిర్దేశం చేస్తారు. టీచర్ ప్రశ్నలు అడిగితే మొదట దీనిని జట్లలో మౌఖికంగా చర్చించాలి. తరువాత పిల్లల్ని వ్యక్తిగతంగా రాయమని కోరవచ్చు.<br>• టీచర్ కూడా పాఠ్యపుస్తక ప్రశ్నలేకాకుండా మరికొన్ని ప్రశ్నలను ఇవ్వవచ్చు. |
| **3(ఎ) భాషాంశాలు- పదజాలం :** (Working with Langauge Vocabulary) | • ఇది పదజాలం / వ్యాకరణానికి సంబంధించిన కృత్యాలు పాఠంలోని భాషా అంశాల ఆధారంగా చదువాలి.<br>• ఖాళీలను పూరించడానికి పదాలను కనుగొనాలని పిల్లలను కోరాలి. దీనివల్ల వారు పాఠాన్ని మళ్ళీ మళ్ళీ చదువుతారు. |
| **3(బి)వినడం మరియు మాట్లాడటం** (Listening & Speaking) | • టీచర్, NROER / ఈ-పాఠశాల నుంచి కథను వినమనడం మరియు కొన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పమనడం లేదా దిగువ పేర్కొన్నవాటిలో ఏదైనా చేయాలని కోరవచ్చు.<br>• కథను క్లుప్తంగా లేదా దాని సారాంశాన్ని తిరిగి చెప్పమనడం.<br>• పిల్లలు ఏదైనా ఇతర భాష / మాతృభాషల్లో కథను చెప్పమనడం. |
| **3(సి) మాట్లాడటం :** | • ముగ్గురు లేదా నలుగురు పిల్లలు జట్లలో ఉండి మేధోమథనం చేయడం ద్వారా ఎలా మాట్లాడాలో చర్చించడం, ఆలోచలను సమకూర్చుకోవడం.<br>• తరువాత వారు తమ ఇంటిపని చేయడం గురించి మాట్లాడుతారు. |
| **3(డి) రాయడం :** | • పిల్లలు ఇంటిపని గురించిన తమ అభిప్రాయాలను రాస్తారు.<br>• పిల్లలు తమ భావాలను ఎలా క్రోఢీకరించుకోవాలో, ఎలా రాయలో చెప్పాలి. మొదట రాస్తారు. రాసిన దాని గురించి చర్చించి సరిచేసుకొంటారు. దీనికి తుది రూపాన్నిస్తారు. దీన్ని జట్టుపనిగా చేసిన తరువాత ఇంటి పనిగా వ్యక్తిగతం చేస్తారు. |

**ముఖ్య విషయనిపుణులు (కె.ఆర్.పి) కొరకు కృత్యం :**

ఏదైనా ఒక తరగతి యొక్క అభ్యసన ఫలితాలను చూడండి. దిగువ పేర్కొన్నవాటిని మీ భాగస్వామి / సమవయస్కులతో చర్చించండి.

- అభ్యసన ఫలితాన్ని సాధించడం కొరకు అవసరమైన బోధనాభ్యసన ప్రక్రియలకోసం ఉదాహరణలు ఇవ్వండి.

# అభ్యసనఫలితాల సాధన

- అభ్యసనఫలితాలు అభ్యసనలక్ష్యాలతో ముడిపడి ఉన్నాయి.
- అభ్యసనఫలితాలను దృష్టిలో ఉంచుకొని కృత్యాలను కేటాయించాలి.
- తరగతికి(స్థాయికి) తగిన, ఇతివృత్తానికి తగిన, భాషావాతావరణంలో నిమగ్నమయ్యే విధంగా బోధనావ్యూహాలను ఎన్నుకోవాలి.
- లింగము, ప్రత్యేకఅవసరాలు, ఆరోగ్యం, శ్రేయస్సు, విలువలు మొదలైనవి బోధనాభ్యసనంలో సమ్మిళితం కావాలి.

# ఉపాధ్యాయులకు/ KRPలకు కృత్యాలు

- మాతృభాషను మరియు ద్వితీయభాషను నేర్చుకున్న విధానాన్ని జ్ఞాపకం చేసుకోండి. దాన్ని (భాషాభ్యసనం జరిగినవిధానాన్ని) ఆత్మకథ రూపంలో రాయండి. **Language Learning Autobiography**

- కింది పుస్తకాలు చదివి వాటిమీద పుస్తకసమీక్షలు రాయండి.
    - పగటికల - గిజూబాయి (**2018** పునర్ముద్రణ)
    - పిల్లలు - భాష - ఉపాధ్యాయుడు - కృష్ణకుమార్ (**2008** పునర్ముద్రణ)

- పిల్లలను భాషావాతావరణంలో నిమగ్నం చేయడానికి అవసరమైన నాలుగు కృత్యాలను/ పనులను రూపొందించండి.

END